# బీఆర్ఎస్ జోరు ప్రతిపక్షాలు బేజారు

- ఇంటింటి ప్రచారంతో హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు
- కాలనీ, బూత్ లెవల్ కమిటీలతో ప్రత్యేక సమావేశాలు
- బీఆర్ఎస్ దూకుడు ప్రచారంతో ప్రతిపక్షాలు స్లో డౌన్



భోలక్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

సిటీబ్యూరో, నవంబర్ 16(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహా నగరంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతున్నది. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో గ్రేటర్లో ప్రచారం ఊపందుకున్నది. పార్టీలన్నీ ఇంటింటి ప్రచారానికి తెరలేపాయి. దీంతో కాలనీలు, గల్లీలు, బస్తీలకు ఎన్నికల హడావుడి చేరుకున్నది. అయితే, దాదాపు 17 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రచార హడావుడి పెద్ద ఎత్తున జరుగుతున్నది. బీఆర్ఎస్ ప్రణాళికాబద్ధమైన ప్రచార తీరు ప్రతిపక్షాల క్యాడర్‌ను కన్‌ఫ్యూజన్‌లో పడేస్తున్నాయి. ప్రత్యర్థుల కంటే ముందుగానే కారు గుర్తు చేరేలా గులాబీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయి. దీంతో ఆశించిన మేర ప్రచారం జరగడం లేదని ప్రతిపక్షాలు, క్యాడర్ డీలా పడిపోతున్నది.

### ఇంటింటి ప్రచారాలు..

ఎన్నికలు అంటేనే ప్రచారాలు, కర పత్రాల పంపిణీలు, ఇంటింటికి పార్టీల అజెండాను చేరవేసేలా చేరికలు, ముఖ్య నేతలతో కీలక సమావేశాలతో రాజకీయ పార్టీల కార్యాలయాలన్నీ సందడిగా మారిపోతుంటాయి. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో గ్రేటర్‌లో ప్రచారం హడావుడి తారా స్థాయికి చేరింది. కానీ, బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారమే ప్రతిపక్షాలకు మింగుడు పడటం లేదు. ప్రధానంగా గ్రేటర్‌లో బస్తీలు, అపార్టుమెంట్లు, కాలనీలతో పాటు విస్తృతంగా పార్టీ కార్యక్రమాలను చేపడుతుంటూ విపక్షాలకు చుక్కలు చూపుతోంది. ఇప్పటి వరకు విపక్ష అభ్యర్థులు ఖరారు పూర్తి అయినా.. ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్‌ల తీరు సొంత నాయకులనే కలవర పెడుతున్నది.

### సంక్షేమాలతో బీఆర్ఎస్‌లో జోష్

ఇంటింటికి తాగునీరు, మెరుగైన మౌలిక వసతులను బీఆర్ఎస్ అందించడం విపక్షాలకు మింగుపడటం లేదు. గతంలో నీళ్ల కోసం కొట్లాడిన సందర్భాలను గుర్తు చేసుకుంటూ.. ఏం చేశారంటూ ఓటర్లు విపక్ష నేతలను ప్రశ్నిస్తున్నారు. ఇక నగరంలో ప్రధాన సమస్యల్లో ఒకటైన వరద నీటి సమస్యపై కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో 70 శాతానికి పైగా సమస్యకు పరిష్కారం చూపింది. ఇవే ఇప్పుడు బీఆర్ఎస్ ప్రచార అస్త్రాలుగా మారి విపక్షాలను నిలువరిస్తున్నాయి.

### చేతులెత్తేసిన విపక్షాలు..

గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న 15 నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు బీఆర్ఎస్ దూకుడు ప్రచారంతో చేతులెత్తిశారు. ఇప్పటికీ కనీసం బూత్ లెవల్ కమిటీ సమావేశాలను విజయవంతంగా పూర్తి చేసుకోలేని పరిస్థితి ఉంది. ఇక ఇంటింటి గులాబీ జెండాలు చేరుతుండటం, అనుకున్న దానికి కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్‌కు ఆదరణ పెరగడం విపక్షాల క్యాడర్‌ను కలవరపెడుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాల్లో బలంగా ప్రచారం చేస్తుండటం మిగతా పార్టీలను నిరుత్సాహానికి గురిచేస్తున్నాయి.

### మేడ్చల్ అంతటా బీఆర్ఎస్ గెలుపు ఖాయం

మేడ్చల్ (నమస్తే తెలంగాణ): మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులు నిర్వహిస్తున్న ప్రచార సభలకు విశేష స్పందన లభిస్తుంది. బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజల నుంచి వస్తు న్న స్పందన నేపథ్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో గెలుపు ఖాయమని బీఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నా రు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలో బీఆర్ఎస్ అభ్యర్థులు మంత్రి మల్లారెడ్డి, కేపీ వివేకానంద్, కృష్ణారావు, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డిలు ప్రచార సభలు, రోడ్ షోలు, ఇంటి ప్రచారాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విజయవంతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న క్రమంలో జరగనున్న ఎన్నికల సందర్భంగా పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని పథకాలు అర్హులైన వారికి మరింత మేలు చేస్తాయని ప్రజలు భావిస్తున్నారు.

## కోట్లాది నిధులతో అభివృద్ధి చేశాం

- భోలక్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ముఠా గోపాల్
- రెండవసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి

కవాడిగూడ, నవంబర్ 16: భోలక్‌పూర్‌లో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. రెండోసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం భోలక్‌పూర్ డివిజన్‌లోని రంగానగర్, భోలక్‌పూర్ హౌజ్, పద్మశాలి కాలనీ తదితర ప్రాంతాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రజలు మూడోసారి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని అన్నారు. వృద్ధాప్య పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహా, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రావు, రాష్ట్ర నాయకులు రహీం, షరీఫ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనివాస్, శంకర్ గౌడ్, బీసీ సెల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాకంత్, కృష్ణ, నాయకులు సునీల్, హరీశ్, సాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

*కీసరలో ఎన్నికల ప్రచారంలో మంత్రి చామకూర మల్లారెడ్డి*



కీసరలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

కీసర, నవంబర్ 16: తెలంగాణలో మూడోసారి మన సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. కీసర మండల కేంద్రంలో గురువారం మంత్రి చామకూర మల్లారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఓటర్లను స్వయంగా మంత్రి కలిసి తనకు ఈసారి మళ్లీ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణలో మళ్లీ మన బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే ప్రభుత్వ హయంలో వచ్చే స్కీంలను యధావిధిగా అందరికీ అందిస్తామని ఓటర్లను కోరారు. ఓటర్ల నుంచి మంత్రికి ఆపూర్వ స్పందన లభించింది. మంత్రి మాట్లాడుతూ, గత తొమ్మిదేండ్లలో మన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత మన సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రభుత్వ హయంలో అమలు చేసిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు చారిత్రాత్మకమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మన బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే మన తెలంగాణ రాష్ట్రం, మనమంతా అభివృద్ధిలో ముందుకెళ్తామన్నారు. మేడ్చల్‌లో బీజేపీ, కాంగ్రెస్‌లను తరిగికొట్టి వారికి అడ్రస్సు లేకుండా చేయాలన్నారు. మేడ్చల్‌లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలందరు తగిన రీతిలో గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో కీసర ఎంపీపీ మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, కీసర సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్, కీసర ఎంపీటీసీ తటాకం నారాయణ శర్మ, బీఆర్ఎస్ నేతలు సుధాకర్ రెడ్డి, మోర రవికాంత్, నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, రామిడి ప్రభాకర్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, బి. శంకర్ గౌడ్, బి.రమేశ్ గుప్త, ఎం.జంగయ్య యాదవ్, బోడుసు రమేశ్ యాదవ్, గుర్రం శ్రీధర్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

### మంత్రి మల్లారెడ్డికి కుర్మ సంఘం మద్దతు

మేడ్చల్: మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన కుర్మ సంఘం ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడటమే కాకుండా సొంత నిధులను సైతం ప్రజల కోసం వెచ్చిస్తున్న మంత్రి మల్లారెడ్డి గెలిపించుకుంటామని చెప్పారు. ఈ మేరకు గౌడవెల్లి గ్రామానికి చెందిన కుర్మ సంఘం సభ్యులు 100 మంది మంత్రి మల్లారెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసి, తమ మద్దతును ప్రకటించారు. గ్రామంలో కుర్మల ఓట్లు 200 వరకు ఉంటాయని, మేమంతా మల్లారెడ్డికే ఓటేయాలని తీర్మానించుకున్నట్టు పేర్కొన్నారు.

# అభివృద్ధిలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- సనత్‌నగర్‌లో 1400 కోట్ల రూపాయాలతో అభివృద్ధి పనులు



మోండా డివిజన్ బండిమెట్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు

మారేడ్‌పల్లి, నవంబర్ 16: అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిద్దిదన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా డివిజన్‌లో బండిమెట్, జైన్ భవన్, సజ్జన్‌లాల్ స్ట్రీట్, టకారబస్తీ, పాట్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతనే రాష్ట్రంలో సనత్‌నగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని చెప్పారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధి గడిచిన తొమ్మిదేండ్లలో జరిగిందని తెలిపారు. సనత్‌నగర్‌లో రూ.1400 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావడం ఖాయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400లకు వంట గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుపై సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు జరుగతాయన్నారు. అదే విధంగా పేదల కోసం మరో లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బీఆర్ఎస్ నాయకులు ఆకుల హరి, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయం

*రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్*



నార్సింగి మున్సిపాలిటీలో రోడ్ షోలో ప్రకాష్ గౌడ్‌కు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మంచిరేవుల గ్రామ మహిళలు

మణికొండ, నవంబర్ 16: అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయం. కాంగ్రెస్‌ది కబ్జాలు, కుంభకోణాల రాజ్యం. బీజేపీది మతాల మధ్య చిచ్చులు పెట్టే సర్కారు అని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గౌలిదొడ్డి, వట్టి నాగులపల్లి, ఖానాపూర్, గండిపేట, కోకాపేట, మంచిరేవుల, నార్సింగి గ్రామాలల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం పెద్ద ఎత్తున రోడ్‌షోను ఆయా గ్రామాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే ఉంది. నేను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గంలో ప్రజల సంపూర్ణ మద్దతుతో తాను అఖండమైన మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామాలల్లో పర్యటన సందర్భంగా మహిళలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖ, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, నర్సింహ, శివారెడ్డి, శ్రీకాంత్‌రావు పాల్గొన్నారు.